Regd. No. H. NL. 18.

50th Year of Publication
విడిప్రతి 50 పైసలు
స్వర్ణోత్సవ సంవత్సరం
శుక్రవారం 14-3-1980

శ్రీ వెంకటేశ్వర
ఫోటోస్టేట్
కాపీయింగ్ సెంటర్
స్టోన్‌హౌస్‌పేట - నెల్లూరు-2
జెరాక్స్ ఫోటో స్టేట్
డూప్లికేటింగ్
టైప్ : తెలుగు, ఇంగ్లీషు
ఫోన్ నెం : 2138
అన్నిరకములైన డాక్యుమెంట్లు, మార్కుల జాబితాలు, లైసెన్సులు మొదలగునవి కాపీలు తీసి ఇవ్వబడును.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 51 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 11

రామా స్టీల్స్
(హోల్‌సేల్ ఇనుప వ్యాపారులు)
(ట్రంకురోడ్డు - సిమ్లా హోటల్ వద్ద)
నెల్లూరు-3 ఫోన్ : 2017
అన్నిరకముల ఇనుపసామానులు, కమ్ములు, బండిపట్టాలు, ఆంగ్లేర్లు మరియు చీలలు, పైపులు, హాండ్ పంపులు, పారలు, పలుగులు వగైరాలకు విచ్చేయండి.

# రాష్ట్ర రాజకీయాల్లో పి. వి. ప్రమేయం- నాయకత్వం విషయంలో అనుకూల ప్రతికూల ప్రయత్నాలు!

నాయకత్వం వెంటనే మారేది లేదు చేసేదిలేదుకాని, హైదరాబాదులో రాజకీయ వంచలనమాత్రం తీవ్రంగానే వుంది. జరిగినా జరక్కపోయినా అసమ్మతీయులు పెద్ద హంగామా చేయగలుగుతున్నారు. ముఖ్యమంత్రి రాజధానిలో లేకపోయేసరికి వీరి హంగామా మరీ ఎక్కువగావుంది. గందరగోళాన్ని, అనిశ్చితస్థితిని కల్గించడం వీరి ఉద్దేశ్యమూ లాగా అన్పిస్తున్నది.

అసెంబ్లీలో జరుగుతున్న వ్యవహారాలు వరే నిత్యం చదువుతూ వున్నాం. పార్టీ సభ్యులకూ దరితెగించినట్లుగా స్వైరవిహారిస్తున్నారు. నిత్యం సమావేశాలు, సమాలోచనలు, విందులు, చర్చలు జరుగుతూనే వున్నాయి. మొన్న పార్లమెంటరీ సెక్రెటరీ రవీంద్రనాయక్ నివాసంలో విందు జరిగింది. మూడు వరులమంది వరకు హాజరై వుంటారన్నారు. చెన్నారెడ్డిని ఏ విధంగా దించడమూ అనేది ఈ విందు సమావేశం ఉద్దేశ్యం

రాష్ట్రరాజకీయాల్లో ఇంతవరకు పి.వి.

—తరువాత 7 వ పేజీలో



ఇది మురళీకృష్ణవారి చిరుకానుక

మాంసాహార ప్రియుల మధురడోలిక

ఆనందలహరి, అందాల భవన్
మురళీకృష్ణ భవన్ మిద్దెమీద

★

అతి త్వరలో ప్రారంభం

అప్సర

నాన్ వెజిటేరియన్

(ఏ. సి. రెస్టారెంటు)

మద్రాసుబస్టాండు - నెల్లూరు.

ఉగాది శుభాకాంక్షలతో

చక్కెర కరువని వద్దు చింత
మురళీకృష్ణ వుంది మీ చెంత

పెండ్లి, పార్టీ, డిన్నర్....
శుభకార్యం ఏదైనా
సమర్థంగా నిర్వహించేందుకు
మేము ఎప్పుడూ సిద్ధమే!

చవులూరించే స్వీట్స్
సొగసునొల్పే సావరీస్
సేదతీర్చే కూల్‌డ్రింక్స్

స్త్రీలకు ప్రత్యేక సీటింగ్
ఏర్పాటు చేయబడినది

మురళీకృష్ణ భవన్

స్వీట్స్, సావరీస్, కూల్‌డ్రింక్స్
మద్రాసు బస్టాండు - నెల్లూరు.
ఫోన్ : 2144

అశ్రుతర్పణం



మిరియాల
అప్పాజీశెట్టిగారు
6-3-80 గురువారం రాత్రి
స్వర్గస్థులైనారు.
ఆయన ఆత్మకు శాంతిని
ప్రసాదించమని భగవంతుని
ప్రార్థిస్తూ-

కర్మక్రతువులు 20-3-80 తేది గురువారం
పొదలకూరులోని మా స్వగృహమున జరుగునని
తెలియజేయడమైనది.

కుమారుడు : మిరియాల కృష్ణమూర్తి
తమ్ముడు : మిరియాల వెంకటసుబ్బయ్య



# సౌభాగ్య థియేటర్

ఇందుకూరుపేట

గౌరవనీయ రెవిన్యూమంత్రి
శ్రీ ఎ. జనార్ధనరెడ్డిగారు
ప్రారంభోత్సవం జరుపుతున్న సందర్భంలో
మా శుభాకాంక్షలు

కె. రామయ్య
రామా ఎలక్ట్రికల్స్, నెల్లూరు



●● ఉత్తరక్రియలు



మా తండ్రి
యేటూరు
వెంకారెడ్డిగారు

10-3-80 తేది సోమవారం
స్వర్గస్థులైరి వారిఆత్మశాంతికి
భగవంతుని ప్రార్థిస్తూ-

ఉత్తరక్రియలు

19-3-80 బుధవారం – నిలుపు
20-3-80 గురువారం – ఎత్తురేవు

ఇందుపూరుగ్రామంలో మా స్వగృహమున జరుగును.

– ఇట్లు –
యేటూరు చంద్రశేఖరరెడ్డి


# నెల్లూరు నలుచెరగుల్లో
## విమర్శకుడు

### జనార్ధనరెడ్డి

రెవిన్యూమంత్రి శ్రీ జనార్ధనరెడ్డి 17 ఉదయం నెల్లూరు వస్తారు. ఇందుకూరు పేటలో గునుపాటి 'సౌభాగ్య' ఆగిరేటి పేట హరిజన శాశ్వత గృహాంకాలనీ; ముత్తుకూరు రోడ్డు 4 వ మైలులో స్కూలుభవన ప్రారంభోత్సవము.

భోజనానంతరం మద్రాసు పోతారట.

### ఆనంవాళ్ళ మార్పుకు పి. వి. ప్రోత్సాహం!

శ్రీ ఆనం వెంకటరెడ్డి, భక్తవత్సలు రెడ్డి గారలు జనతాపార్టీకి రాజీనామా ఇవ్వబోతున్నారని, ఇం.కాం.లో చేరబోతున్నారని గతవారం 'జమీన్‌రైతు' ఒక వార్త ఇచ్చింది. కాని ఇంతవరకు వారినుండి అటువంటి ప్రకటన రాలేదే అని కొందరు సందేహం వెలిబుచ్చుతున్నారు.

నిజమే; రాజీనామా వార్త ఇంకా వెలువడలేదు. కానీమేము నిరాధారంగామాత్రం ప్రకటించలేదు. మా వార్త నిరాధారమైనదైతే, ఈ పాటికి ఖండన వచ్చివుండాలి. ఒకదినపత్రికవారు అడిగినా వారు ఖండించలేదంటే, మా వార్త నిజమైనదని రుజువవుతుంది. ఎంతవరకంటే తయారైన రాజీనామా పత్రాలను తాత్కాలికంగా నిలిపివుంచవచ్చు; ఈరోజు కాకుంటే రేపైనా పంపడం ఖాయమని మా అభిప్రాయం. ఎంతో ఆలోచించి, అనుయాయులతో సంప్రతించి తీసుకున్న నిర్ణయం; మారబోదనే మా అభిప్రాయం.

అసలు శ్రీ పి. వి. నరసింహారావుగారి సలహా, హామీలే వీరి మార్పుకు ప్రధాన కారణమంటారు. ముందు జనరానుండి బయటపడండి, తర్వాత నేను చెప్తాను అని పి. వి. గట్టిగా మాటయిచ్చాడనికూడా అంటారు, వెంకటరెడ్డిగారు తిరుపతిలో కాటోలు పి. వి.ని కలసికొన్నారు.

గతవారం మావార్త నిరాధారమైందికాదని చెప్పడానికే ఈ వివరణంతా!

### ఏమిటీ అరాజకం?

7తేది సాయంత్రం రంగనాయకుల సినిమా హాలుదగ్గర పరిశాద్ అనే వి. ఆర్. కాలేజీవిద్యార్థినికపాటిపాటెంపుచేందిన నలుగురుయువకులు ఇనుపకడ్డీలతో తలపగిలేటట్లు కొట్టారు. తర్వాత ఆస్పత్రిలో ఆ విద్యార్థికి 24 కుట్లు వేయవలసివచ్చిందట. పాతకక్షలమూలంగా జరిగినదౌర్జన్యమట ఇది.

అది అంతటితో పోలేదు; ఆనలుగురు అక్కడనుంచి అరుపులు, కేకలతో నానాకసనగా రామలింగాపురంవరకు సైక్లో విహారంచేస్తూపోయారట. మధ్యలో వి.ఆర్ కాలేజిలోకిదూరి పట్టపుత్యానికి ఇద్దరు జవాన్లను, కొందరు విద్యార్థులను కొట్టారట. ప్రిన్సిపాల్‌కాలేజికి సెలవిచ్చి, గేట్లు మూయించారట. రామలింగాపురంలో కూడా ఒకరిద్దర్ని కొట్టారట. వీళ్ళందరి చేతుల్లో సైకిలుచైనులు, కర్రలవంటి ఆయుధాలు వున్నాయట. వీళ్ళలో ఒకరిని మాత్రం పోలీసులు తరువాత సంఘటనప్పుడే అరెస్టుచేశారు.

ఏమిటీ అరాజకం? పట్టపగలు నడుగురు రౌడీలు బజారులో ఇంత దౌర్జన్యకాండ జరుపుతుంటే పోలీసు ఏం చేస్తున్నట్లు? వారిని ఎందువల్ల అదుపులోపెట్టలేకపోయినట్లు? అసలు పోలీసులంటే ఏమాత్రం భయంవున్నా వీరిట్లా ప్రవర్తించగలుగుతారా? ఇంత విచ్చలవిడితనమైతే ఇక ప్రజలు బ్రతికేదెట్లా? పోలీసు లకుమాత్రం అవమానకరమైన విషయం కాదాఇది?

కొత్త ఎ. ఎస్. పి. శ్రీ ఎం. కాన్కరయ్య వచ్చినతర్వాత పోలీసులలో ఏర్పాటు, స్తబ్ధత తొలగిపోయాయనుకున్నారు; అవేవి అప్పుడే చల్లారిపోయిందా?

### ప్రమాదకరంగా వున్న పాడుబడిన బావి

దర్గామిట్ట, గాయత్రినగర్‌లో ఆ ట్టల ఫ్యాక్టరీ వెనుక ఒక పాడుబడిన బావి వుంది పాతికయుగం లోతువరకు త్రవ్వి, నీళ్ళుపడకనేమో ఆ గుంటను అట్లానే వదిలేశారట. దానికిచుట్టూ గోడకూడాలేదు. అందువల్ల చీకట్లో అటుపోయినవారు దాంట్లో పడి కాళ్ళుచేతులు విరగకొట్టుకొంటున్నారు. ఆ మధ్య ఒక పిల్లవాడు ఆ గుంటలోపడి నడుం విరగకొట్టుకున్నాడట. మొన్న 7 తేది అరిగల రవీంద్ర అనే యువకుడు చీకట్లో కాలుజారి అందులో పడ్డాడట. పాపం, తెల్లారేవరకూ అక్కడే వుండిపోయాడు. పొద్దున, ఒక ఎస్.పి.పి. ఆఫీసరు దారినపోతూ ఆ యువకుణ్ని చూసి, బయటకు లాగాడట.

ఆ బావిని వెంటనే పూడ్చివేయడమో, లేదా చుట్టూ ఎత్తైన కట్టడం కట్టడమో చేయాలి.

### లారీ ప్రమాదంలో యువకుడి దుర్మరణం

గూడూరుకాలువ బ్రిడ్జి దగ్గర ఈరోజు (14తేది) తెల్లవారు జరిగిన లారీ ప్రమాదంలో ఖాసిం (20) అనే యువకుడు దుర్మరణం పాలయ్యాడు.

ఖాసిం ఒక లారీక్రింద నిద్రపోతున్నాడట. వరంగల్ నుంచి వస్తున్న ఇంకొకలారీ (ఎ. ఎ. వి 1886), నిల్చివుండిన లారీని గుద్ది, ఖాసింమీదకు ఎక్కిందట. అతను అక్కడికక్కడే చనిపోయాడు. ఖాసిం ప్రక్కనే వుండిన లారీ డ్రైవర్ కు కాళ్ళు విరిగిపోయాయట.

### మరణాలు

వి. ఆర్. కాలేజి గుమాస్తాగా పాతికేళ్ళనుండి పనిచేస్తున్న ఏ. మధుసూదనరావు(48) 7 తేది గుండెపోటుతో మరణించారు. 1 తేది సుబేదారుపేటరోడ్డులో ఒక టాక్సీ గుద్దిందట; పైకి పెద్ద గాయాలేమీలేవు; చికిత్సపొందుతుండగా గుండెపోటువచ్చి హఠాత్తుగా మరణించారు, తండ్రి, భార్య, నలుగురుపిల్లలున్నారు.

మధుసూదనరావు కుటుంబం సహాయం అవసరమైన పరిస్థితిలో వున్నదన్నారు. విద్యార్థులు పూనుకుంటే, ఎంత సహాయమైనా అందించవచ్చు.

౦ ౦ ౦

తాళ్ళపూడివాసి, స్వర్గీయ మెట్టా రాజగోపాలరెడ్డి మేనల్లుడు శ్రీ టక్కవరపు రామచంద్రారెడ్డి (43) 7 తేది గుండెపోటుతో మృత్యువాత బడ్డారు, తల్లి, భార్య, ముగ్గురు బిడ్డలు వున్నారు.

పై కుటుంబాలవారికి మా సానుభూతి.

### నెల్లూరు బజారు

| | |
|---|---|
| మొలగొలుకులు (పాతవి) | 1350.00 |
| ,, (కొత్తవి) 8872, 8874 | 980.00 |
| మసూరి | 1080.00 |
| ఐ. ఆర్. 20 | 930.00 |
| బంగారం (8గ్రా) పవన | 980.00 |
| వెండి (10గ్రా) | 82.00 |

★





SALES & SERVICE
బాబుల్ ఎలక్ట్రానిక్స్
కాపువీధి - నెల్లూరు
ఫోన్: 1212



INTRODUCING
B. P. T.
GLAZED TILES.
Available
at lowest rate
Plywoods &
Sun Gloss etc.
A. VENKATESWARLU
& SONS,
TRUNK ROAD,
NELLORE.



MY
BEATIFIC CANDID ECLAT
ON THE OCCASION OF CELESTIAL
TOUR OF MY BROTHER-IN-LAW
GOPINATH
SON OF SRI KODURU SRIRANGA REDDY
TO SOUTH EAST ASIAN COUNTRIES
AND ARCHIPILAGO ON 30-3-19
Dr. J.P. Reddy



ఇనాగ్యురల్ మ్యాచ్: తిలకిస్తున్న డాక్టర్ శ్రీధరరావు, మల్హోత్రా, వి. యస్. రామచంద్రరావు, ఆనం వివేకానందరెడ్డి, రవీంద్రబాబు,

# ఆటలమీద పాతమోజు మళ్లీ మొలకెత్తిందా?

నెల్లూరీయులకు ఈమధ్య ఆటలమీద పాతమోజు తిరిగి మొలకెత్తినట్లుంది. తరచు ఏవో ఒక పోటీలు జరుగుతున్నాయి. త్వరలో దక్షిణమండల బాస్కెట్‌బాల్ పోటీలుకూడా జరుగనున్నాయట. ఆతర్వాత, జాతీయ ఫుట్‌బాల్

## టేబుల్ టెన్నిస్ పోటీలు

క్రీడోత్సవాలుకూడా జరుపుతాయని ఆమధ్య జనార్దనరెడ్డిగారు చెప్పారు. మొన్న 8, 9 తేదులలో నె. జి. టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ సి. ఎ. ఎం. హైస్కూలులో జిల్లాస్థాయిలో పోటీలు జరిపింది.

ఈ పోటీలపట్ల క్రీడాకారులు ఎక్కడలేని ఉత్సాహం ప్రదర్శించారు. దాదాపు 150 మంది క్రీడాకారులు వాటిలో పాల్గొన్నారంటే ఇక అవెంత ఉత్సాహంగా జరిగిందీ ఊహించుకోవచ్చు.

ఈ పోటీలను 8 తేదీ జిల్లా అటవీ శాఖాధికారి శ్రీ బి. మల్హోత్రా ప్రారంభించారు. ఆ సభను శ్రీ ఆనం వివేకానంద రెడ్డి అధ్యక్షించారు. అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ ఎం. శ్రీధరరావు స్వాగతించారు.

రెండురోజుల పోటీలలో విజేతల వివరాలివి:-

పురుషుల సింగిల్స్ విన్నర్: టి. మల్లికార్జునరెడ్డి; స్త్రీలు: టి. సూర్యకళ. రన్నర్స్: ఎస్. కె. ప్రభాకర్; యస్. ఉష. పురుషుల డబుల్స్ విన్నర్స్: బాబు, ఉత్పలరావు; స్త్రీలు: ఉష, జయశ్రీ, రన్నర్స్: ఎం డి. ఆజామ్, దయాకరరెడ్డి స్త్రీలు: టి. సూర్యకళ, జ్యోత్స్న.

బాలుర సింగిల్స్ విన్నర్. ఉత్పలరావు రన్నర్: ఆంథోనిసి. బాలుర డబుల్స్ విన్నర్స్: ఉత్పలరావు, బాలసుబ్రహ్మణ్యం: రన్నర్స్: ఆంథోని, సింగ్. మిక్స్‌డ్ డబుల్స్ విన్నర్స్: ఎస్. కె. ప్రభాకర్, ఉష; రన్నర్స్: ఎ.వి యస్ సుబ్రహ్మణ్యం, జయశ్రీ. ప్రత్యేక బహుమతులు: కుమారి పై. సుధారాణి, కుమారి ఆనం లక్ష్మీదేవి

9 తేది సాయంత్రం ఎ. ఎస్. పి. శ్రీ ఎం. భాస్కరయ్య విజేతలకు బహుమతులు పంచిపెట్టారు. ★

## రాష్ట్రరాజకీయాలు
(మొదటిపేజి తరువాయి)

నరసింహారావు తోశ్యం వుందా లేదా అనిపించే విధంగా వుండేది. కాని ఇప్పుడు అసమ్మతీయుల కార్యకలాపాలకు పి. వి. ప్రమేయము, ప్రోత్సాహము వున్నాయా అనే సందేహం కలుగుతున్నది. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన శాసనసభ్యుడు శ్రీ ఎం. శ్రీనివాసరావు పి.వి. అనుచరుడు. ఎప్పుడూ అసమ్మతీయుడే; అంటే చెన్నారెడ్డివ్యతిరేకి అన్నమాట. కాని చెన్నారెడ్డికి వ్యతిరేకంగా అంతబహిరంగంగా వ్యవహరించేవారుకాదు. అటువంటి శ్రీనివాసరావు ఇప్పుడు ముందడుగువేసి చెన్నారెడ్డిని దింపాలని కోరుతున్నాడంటే, పి.వి. ప్రమేయం వుండితీరాలని విషయజ్ఞులు భావిస్తున్నారు ఈ సారి కనపడుతున్న ఇంకొక మార్పు పాత అసమ్మతీయులు బయటకు అంతగా కనపడడం లేదు. నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిగారు ఎప్పుడూ వుండేవారనుకోండి; భాస్కరరావు శిష్యులు పి. వి. అనుయాయులు తదితరులు ప్రముఖపాత్ర వహిస్తున్నారు. వీరు చెప్పుకొంటున్నట్లు వీరిబలం 150 అనేది నమ్మలేని సంఖ్య. ఇందిరాగాంధీ చెన్నారెడ్డికి వ్యతిరేకమనేది ఖచ్చితంగా తెలియటపడితే ఏమోకాని ఇప్పుడు వీరిబలం నలభైకి మించకపోవచ్చునంటారు.

చెన్నారెడ్డికి వ్యతిరేకంగా ఢిల్లీలో ప్రయత్నాలు చేస్తున్నవారెవరో తెలియదు: మంత్రులు రాజారాం, మదనమోహన్‌లు ఢిల్లీకి పోయివచ్చారు. హోం మంత్రి హాషిం, రెవెన్యూమంత్రి జనార్దనరెడ్డి మరి కొందరు మంత్రులు ముఖ్యమంత్రితోటి ఢిల్లీలోనే వున్నారు. ఈసారి భాస్కరరావు మాత్రం ఢిల్లీకిపోలేదు. చెన్నారెడ్డి వ్యతిరేకులకు ఢిల్లీలో పి. వి. ఒక్కడే అండగా వున్నాడో, మరెవరైనావున్నారో తెలియదు కాని, చెన్నారెడ్డి అనుకూలురు ఆయనకు సంజయ్‌గాంధీ విముఖత లేకుండా చేయడానికి, కమలనాథ్‌వంటి ఆయన సన్నిహితుల ద్వారా కృషిచేస్తున్నట్లుంది. చెన్నారెడ్డి పక్షంగా జనార్దనరెడ్డి ప్రభృతులు గట్టిగావున్నారు.

ఢిల్లీవార్తలనుబట్టి నాయకత్వం మార్పు వెంటనే వుండదని, జూన్ ప్రాంతంలో ఆ సమస్య ఆలోచనలకు తీసుకోబడవచ్చునని అంటారు. ఎవరెంత ఏగిరినా కీలకం ఇందిరాగాంధీ చేతిలోవుంది. ఆమె చెన్నారెడ్డిని కొనసాగించదలిస్తే ఆయన్నెవరూ కదిలించలేరు. ఆమె మార్పును సంకల్పిస్తే దాన్నెవరూ అడ్డుకోలేరు.

## మేము-మీరు
( 3వ పేజి తరువాయి )

అతనిదే కాలమైనా అన్నింట్లో ముందడుగు వేయగలుగుతున్నారు; తబ్బిలేనివారు, అతనిదెంత అగ్రకులమైనా వెనుకే వుండిపోతున్నారు. కాగితాలమీద, రాజకీయ నాయకుల వ్యర్థ ఉపన్యాసాలనిండా ఏమైనా వుండవచ్చుకాని, వాస్తవంగా మన కళ్ళ ఎదుట జరుగుతున్న సత్యం ఇది.

ఈ విషయంలో హరిజనులే కొంత నయం. ప్రతిమంత్రివర్గంలో, ప్రతిశాఖలో వారికి రిజర్వేషన్లు వుంటున్నాయి. కులం పేరుతో కొందరికైనా వారికి అవకాశాలు లభిస్తున్నాయి.

బి. టి. శ్రీనివాసులురెడ్డి - పెదపుత్తేడు ★



టేబుల్ టెన్నిస్ సింగిల్స్ విన్నర్ టి. మల్లికార్జునరెడ్డి


నెల్లూరుజిల్లా గ్రామ స్వరాజ్య సంఘం
ఖాదీభాండారు
కాపువీధి. నెల్లూరు
ప్రత్యేక రిబేటు 25 శాతం
ఉగాది పండుగ సందర్భమున ఖాదీ అమ్మకములపై రూ 1టికి 25 పైసలు రిబేటు 20.3.80తేది వరకు ఇవ్వబడును.
ఇట్లు,
మేనేజరు



నెల్లూరుజిల్లా ఎగ్జిబిటర్ మహాశయులకు నూతన తెలుగు సంవత్సర శుభాకాంక్షలు

మీ ఆదరణ అభిమానమే మా పురోగమనానికి "పునాది" మీ అభివృద్ధి- శ్రేయస్సులే మా "మూలధనం"

విజయవంతంగా ప్రదర్శింపబడుచున్న మా చిత్రములు

1) శంకరాభరణం 2) చండీప్రియ

ప్రదర్శనకు సిద్ధముగాయున్న మా చిత్రములు

1 సతీసావిత్రి
2 దేవదాసు మళ్ళీపుట్టాడు
3 నాయుడుబావ
4 అల్లరిబుల్లోడు
5 చెప్పింది చేస్తా (స్కోపు)
6 వినాయక విజయము
7 దొంగలదోపిడి
8 వయసు పిలిచింది
9 గుప్పెడు మనసు
10 ఇంటింటి రామాయణం
11 గాయత్రి
12 శంఖుతీర్థం
13 ప్రెసిడెంటు పేరమ్మ
14 శిక్షారాజ
15 రాముడు-రంగడు
16 తుఫాన్‌మెయిల్
17 కోడెనాగు
18 నామాలతాతయ్య
19 మాయామశ్చీంద్ర
20 నాయకుడు-వినాయకుడు

మా రాబోవు చిత్రములు

హరేకృష్ణ - హలోరాధ
కృష్ణ, శ్రీప్రియ

తాతయ్య ప్రేమలీలలు
నూతన్‌ప్రసాద్, సీమ, చిరంజీవి, గీత


అందాలరాశి
రవి, రాజకుమార్

అందగాడు
కమలహసన్, శ్రీదేవి, సీమ, జల్లి.

అదృష్టవంతుడు
కృష్ణ శ్రీదేవి

సుబేదారుపేట - నెల్లూరు
ఫోన్ : 2014

శాంతి పిక్చర్స్



ఉగాది పర్వదినాన వెలుస్తున్న ఇందుకూరుపేట భాగ్యరాశి

# ★★★ సౌభాగ్య థియేటరు ★★★

## 17-3-80 తేది ఉదయం 9-15 గంటలకు శుభ ప్రారంభం

ప్రారంభకులు :

**శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి**
[రెవిన్యూశాఖామాత్యులు]

సభాధ్యక్షులు :

**డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి**
[ఉత్తరప్రదేశ్ మాజీ గవర్నరు]

★★★ ఎల్లరకు ఇదే మా ఆహ్వానం ★★★

జి. శ్రీధర్‌రెడ్డి - మేనేజింగ్ పార్టనర్

### సాంకేతిక నిపుణులు

మా థియేటరు నిర్మాణములో అన్నివిధాల సహకరించిన సాంకేతిక నిపుణులకు మా కృతజ్ఞతలు

| | |
|---|---|
| ప్రొజెక్టర్సు : | వెస్ట్రెక్స్ సౌండ్ సిస్టం<br>ఇంజనీరు : కృష్ణస్వామి, మద్రాసు |
| థియేటర్ నిర్మాణము : | ఆర్కిటెక్ట్ ఇంజనీరు; బి. మల్లికార్జునరావు<br>రవిచంద్ర కన్సల్టెంట్స్,<br>బృందావనం నెల్లూరు. |
| ఎలక్ట్రిఫికేషన్ : | కె. రామయ్య<br>( రామా ఎలక్ట్రికల్స్ నెల్లూరు ) |
| ఫర్నిచర్ : | ఎ. ఆర్. బ్రదర్స్, మద్రాసు |
| కర్టన్ కంట్రోల్ : | ఎం. ఎస్. ప్రకాష్,<br>శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ వర్క్స్<br>మద్రాసు |
| ట్రస్సెస్ ఫాబ్రికేషన్ : | సాబ్‌జాన్, నెల్లూరు |
| తాపి మేస్త్రి : | కె. కృష్ణయ్య, ఇందుకూరుపేట |
| కార్పెంటర్ : | గోపాల్, నెల్లూరు |
| పెయింటింగ్ : | ఎత్తిరాజులు, నెల్లూరు |
| పర్యవేక్షణ : | వి. శ్రీరామమూర్తి, ఇందుకూరుపేట |

గునుపాటి రామచంద్రారెడ్డి M. L. C., గునుపాటిపద్మనాభరెడ్డిగారల అభివందనములతో

Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore (AP)